గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె. సి. భాను

సివిల్ రివిజన్ పిటిషన్ సంఖ్య.70/2015

ఉత్తర్వు:

అదనపు సీనియర్ సివిల్ జడ్జి, నరసరావు పేట కోర్టు యొక్క ఓ.ఎస్.నెం.418/2011 లోని ఐ.ఏ.నెం.1504/2011 లో తేది.29-02-2012 నాటి ఉత్తర్వు ధృవీకరిచబడినది. ఈ ఉత్తర్వుకు వ్యతిరేకముగా అప్పీలు చేయబడిన సివిల్ మిస్ లేనియస్ అప్పీలు నెం.11/2012లో XIII అదనపు జిల్లా జడ్జి, నర్సరావుపేట, తేది.12-08-2014న జారీ చేసిన ఉత్తర్వు వ్యతిరేకంగా, ప్రస్తుత సివిల్ రివిజన్ పిటిషన్ భారత రాజ్యాంగము ,ఆర్టికల్ 227 క్రింద నిర్దేశించబడినది.

**2.** ప్రస్తుత రివిజన్ పిటిషన్ ను పరిష్కరించుటకు అవసరమైన సంక్షిప్త వాస్తవాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు:

అసలు, దావా షెడ్యూలు ఆస్థి బొల్లేపల్లి బుచ్చయ్యకు చెందినది, ఆయన తన భార్య పక్షమున రీజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ ను తేదీ. 11-07-2005లో అమలుపర్చెను; ఆ తరువాత ప్రతిగ్రహీత గిఫ్ట్ డీడ్ ను స్వీకరించెను మరియు అటువంటి ఆస్థిని, రిజిస్టర్డ్ సేల్ డీడ్ ను,తేదీ. 26-07-2005న జి. పద్మ అను వారికి రూ.60,000/- కు విక్రయించెను. మరియు అప్పటి నుండి పద్మ ఆస్థి యొక్క స్వాధీనము మరియు అనుభవమును కల్గియుండెను; ప్రస్తుత పిటిషనర్లు, దావా షెడ్యూల్ ఆస్థిని అమలు చేయబడిన సెల్ డీడ్ ద్వారా, పద్మ వద్ద నుండి 11-01-2008న రూ.3,40,000/-లను కొనుగోలు చేసినారు. మరియు అప్పటి నుండి వారు ఆస్తి యొక్క స్వాధీనము మరియు అనుభవంలో ఉన్నారు; అపరిచిత వ్యక్తులైన, ప్రస్తుత ప్రతివాదులు/దావాలో ప్రతివాదులు, ఆస్థిపై ఏ

హక్కు/హక్కు మూలము లేకుండా ఆస్తిలో జోక్యం చేసుకొనుటకు ప్రయత్నించుచున్నారనియు, ప్రస్తుత పిటిషనర్లు శాశ్వత నిషేదాజ్ఞ కొరకు దావా వేసినారు మరియు తాత్కాలిక నిషేధాజ్ఞ కొరకు కూడా దరఖాస్తు వేసినారు.

3. పిటిషనర్లుకు గాని లేక వారి పూర్వీకులు హక్కు మూలము కలవారికి గానీ హక్కు లేదని పేర్కొనుచూ ప్రస్తుత ప్రతివాదులు/దావా లో ప్రతివాదులు కౌంటర్ ను దాఖలు చేసెను; తేది.10-06-1985 నాటి నమోదు చేయబడిన సెల్ డీడ్ లో దావా షెడ్యూల్ ఆస్థి భాగము మరియు విడదీయరాదనియు; రెండవ ప్రతివాది, తేది.16-12-2011 రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా 304 చదరపు అడుగులు స్థలం కొన్నాడనియు, మరియు అందువలన పిటిషన్ను కొట్టివేయాలని కోరినారు.

4. రికార్డులో ఉన్న విషయాలను పరిశీలించిన తరువాత, విచారణ కోర్టు పేర్కొన్న మధ్యంతర దరఖాస్తును కొట్టివేసినది. మరియు అప్పీలు చేసిన మీదట అది స్థిరపరచబడినది.

5. దావా వేయక ముందు ప్రశ్నలో ఉన్న దావా షెడ్యూలు ఆస్థి పిటిషనర్లు యొక్క స్వాధీనము మరియు అనుభవములో కల్గియున్నారనియు; పిటిషనర్లు అర్హత కల అధికారుల నుండి అనుమతింపొందిన తరువాత , షెడ్యూలు ఆస్తిలో నిర్మాణము మొదలు పెట్టినారనియు, ప్రస్తుత పిటిషనర్ల ప్రాజ్ఞులు న్యాయవాది వాదించెను మరియు అందువలన సివిల్ రివిజన్ పిటిషన్ను స్వీకరించవలెననిప్రార్ధించెను.

6. మధ్యంతర ఉత్తరులు అనుమతి లేక తిరస్కరణ బాగా స్థాపితమైన మూడు సూత్రములచే మార్గదర్శకముచేయబడును, అవి:

1) ఆస్థి మీద, పిటిషనర్లు ప్రాధమిక హక్కు, హక్కు మూలము మరియు ఆసక్తి కల్గియున్నారా 2) సమతుల్యత యొక్క అనుకూలత పిటిషనర్ల పక్షమున ఉన్నదా మరియు 3) తాత్కాలిక నిషేధాజ్ఞ ఉత్తర్వు అనుమతింపబడినచో పిటిషనర్లు, సరి చేయ వీలు కాని తీవ్రనష్టము వలన భాధకు గురవుతున్నారా.

7. ఏక పక్ష మధ్యంతర నిషేధాజ్ఞ ఉత్తర్వును పొందిన తరువాత, అర్హులైన అధికారుల నుండి పిటిషనర్లు *ప్లాను అనుమతి* మరియు ఆమోదమును పొందినారు మరియు ఆ తరువాత దావా షెడ్యూల్ ఆస్థిలో నిర్మాణము మొదలు పెట్టినారని, సవాలు చేయబడిన ఉత్తర్వులో అప్పీలు కోర్టుచే గమనించబడినది. ప్రశ్నలో ఉన్న ఆస్థి ఖాళీ స్థలమైనందు వలన దావా పరిష్కారము పెండింగులో ఉండగా, తాత్కాలిక నిషేదాజ్ఞ ఉత్తర్వులు కొరకు అర్హులా కాదు అనునది ప్రధాన దావాలోనే పరిష్కరించవల్సియుండును; ఎందుకనగా దావాలో కోరబడిన ముఖ్యమైన ఉపశమనము మరియు మధ్యంతర ఉపశమనమగుట రెండు ఒక్కటే.

8. సరి చేయలేని నష్టము సంబంధించి, తాత్కాలిక నిరోధఉత్తర్వు అనుమతించబడిన ఎడల, ప్రశ్నలోని ఆస్తి ఖాళీ స్థలమైన కారణంగా, పిటిషనరులు ఎటువంటి సరి చేయజాలని నష్టమును అనుభవించరు.కానీ, ఏకపక్ష మధ్యతర నిరోధ ఉత్తర్వు ముసుగులో, పిటిషనర్లు, దావా షెడ్యూలు ఆస్తిలో నిర్మాణము చేయరాదు. పిటిషనర్ల కు సమతుల్యత యొక్క అనుకూలత లేదు.అందువల్ల, ఈ అంశాలన్నింటినీ పరిశీలిస్తే, ట్రయల్ కోర్ట్ మరియు అప్పీలేట్ కోర్టు అనుకూలంగా నిషేధాన్ని ఇవ్వడానికి తిరస్కరించినవి. మరియు ఆ ఉత్తర్వులో ఈ కోర్టు జోక్యము కలుగచేసుకొను అవసరములేదు.

9. ఆ ప్రకారంగా, సివిల్ రివిజన్ పిటిషన్ కొట్టివేయబడినది.ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు ఉండదు.ఏవైనా ఇతర దరఖాస్తులు రివిజన్ లో ఉన్నట్లయితే అవి ముగించబడతాయి

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

న్యాయమూర్తి కె. సి. భానుజనవరి 30,2015